సంపుటం 18 సంచిక 55 రిజిస్టర్ నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

1—8—1960 హైదరాబాదు మంగళవారం సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

కేంద్ర బడ్జెటు సంగ్రహ స్వరూపం

(లక్షల రూపాయలలో)

	బడ్జెటు 1959—60	సవరించిన బడ్జెటు 1959—60	బడ్జెటు 1960—61
ఆదాయం...	రూ. 780.10	రూ. 838.66	రూ. 896.45 (+ రూ. 23.53)
ఖర్చు.....	రూ. 839.18	రూ. 854.05	రూ. 980.35
	రూ. 59.08 —	రూ. 15.39] —	రూ. 60.97

దయ చేయండి! చల్లని పానీయములకు
జనతా కూల్ డ్రింక్స్
ఫోన్ నెం: 864.
ఉస్మాన్‌గంజ్ ఎదుట, హైద్రాబాదు.
రుచియైన ఐస్‌క్రీం, ఫ్రూట్ శాలాడ్, ద్రాక్ష, బాదం పాలు వగైరా రకముల చల్లని పానీయములు సేవించి సేద దీర్చుకొనండి... విందులకు, పార్టీలకు సరసమైన రేట్లకు సప్లయి చేయబడును.
ఇట్లు
అట్లూరి పూర్ణచంద్రరావు.

1960-61 కేంద్రబడ్జెటులో రు.23.53 కోట్లపరకు కొత్తపన్నులు

సరిహద్దు పరిస్థితి దృష్ట్యా రక్షణ వ్యయం హెచ్చింపు

భారతదేశ ఆర్థిక పరిస్థితి మెరుగవుతున్నదని బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ పార్లమెంటులో ఆర్థిక మంత్రి మురార్జీదేశాయ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి లోక్ సభలో ఈవేళ 1960-61వ సంవత్సరపు బడ్జెటును ప్రవేశపెడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరము ద్వితీయ ప్రణాళికలోని తుది సంవత్సరమనీ, ఆ సంవత్సరము అంతమై తృతీయ ప్రణాళిక ప్రారంభమయేనాటికి దేశఆర్థిక పరిస్థితి సుస్థిరంగాపుండేట్టు శ్రద్ధ వహించి కృషి చేయడము అవసరము అనీ భారత జాతికి హెచ్చరిక చేశారు.

మంత్రి జరుగుతున్న ఆర్థిక సంవత్సరము అంచనాలను సమీక్షించి, వచ్చే సంవత్సరపు బడ్జెటు అంచనాలను వివరించారు. నడుస్తున్న సంవత్సరపు బడ్జెటులో రెవిన్యూ రూ. 780.10 కోట్లుగానూ, రెవిన్యూ వ్యయము రూ. 839.18 కోట్లుగాను కాగా రెవిన్యూ తరుగు రూ. 59.08 కోట్లుగాను అంచనా వేయబడిందనిచెప్పారు. ఈసంవత్సరం లోటు రు.15కోట్లు

మాత్రమే

నికరపు వసూళ్లు, ఖర్చుల పోకడను బట్టి, రెవిన్యూ ఇప్పుడు రూ. 838.66 కోట్లుగానూ, వ్యయము రూ. 854.05 కోట్లుగాను లభించబడింది. అంటే లోటు రూ. 15.39 కోట్లు మాత్రమే ఉంటుంది. కస్టమ్స్, కేంద్ర ఎక్సైజు సుంకాల క్రింద హెచ్చు మొత్తాలు వసూలు అయినందువ రెవిన్యూ రూ. 58.56 కోట్లు పెరిగింది.

రక్షణవ్యయం హెచ్చింపు

1959 - 60 వ సంవత్సరములో పౌర వ్యయం రు. 610.35 కోట్లని యిప్పటి అంచనా, బడ్జెటు అంచనా రు. 596.50 కోట్లు. రక్షణ వ్యయము రు. 243.70 కోట్లు. కాగా అసలు అంచనా రు. 242.68 కోట్లు.

వర్తమాన సంవత్సరంలో రెవిన్యూ కాకుండ నికరపు రక్షణ వ్యయము యొక్క సవరించిన అంచనా బడ్జెటు మొత్తంకంటె రు. 1.02కోట్లు పెరిగినదనీ, వైమానిక దళం శాఖకు బడ్జెటులో 1958 - 59 వ సంవత్సరపు లావాదేవీలను నిర్వహించవలసివున్నందున మొత్తం పెరిగినదనీ కూడా ఆర్థిక మంత్రి వెల్లడించారు. అయితే నౌకాదళ వ్యయం కొంత తగ్గింది.

వచ్చే ఆర్థిక సంవత్సరం

ఆయవ్యయాల అంచనా

ప్రస్తుత పన్నుల విధానం ప్రాతిపదికపై 1960 - 61 వ సంవత్సరానికి ఆదాయం రు. 896.45 కోట్లని,వ్యయం రు. 980.35 కోట్లనీ అంచనా వేయబడినదనీ కాగా రెవిన్యూ పద్దు క్రింద లోటు రు. 83.90 కోట్లనీ ఆర్థికమంత్రి తెలియచేశారు. కస్టమ్సు సుంకాలవల్ల ఆదాయం రు. 160 కోట్లు ఉండగలదనీ, యూనియను ఎక్సైజు సుంకాల వల్ల ఆదాయం రు. 358.91 కోట్లనీ, దాయపు పన్ను, కార్పొరేషను పన్నులవల్ల 10 కోట్ల రూపాయలు పెరుగగలవనీకూడా ఆయనఅన్నారు.

రానున్న సంవత్సరములో వ్యయం రు. 980.35 కోట్లు వుండగలదనీ, అందులోరు.272.26కోట్లు రక్షణరంగాలపైనవుండగలదనీ పౌరవ్యయం 708.09 కోట్లు వుండగలదనీ ఆర్థికమంత్రి వెల్లడించారు. పౌర వ్యయం రు. 97.74 కోట్లకు పెరిగినదనీ, ఋణసహాయ నిర్వహణకు రు. 9.45 కోట్లు ఖర్చు కాగలదనీ కూడ పేర్కొన్నారు. సమాజ వికాస కార్యక్రమంతో సహా అభివృద్ధికృషి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు కలిపి రు. 27 కోట్లు ఖర్చు కాగలవని అంచనా.

రక్షణవ్యయం రు. 272కోట్లు

వచ్చే ఏడాది రక్షణ వ్యయం రూ. 272.26 కోట్లు అని అంచనా వేయబడిందని ఆర్థిక మంత్రి అన్నారు. అంటే యిప్పటి సవరించిన అంచనాలకంటే రు. 28.56 కోట్లు ఎక్కువఅన్న మాట. పైనిక, నౌకాదళాల అంచనాలు పెరిగాయి. వైమానిక దళము అంచనాలు తగ్గాయి.

వ్యయం పెరిగిన కారణం

మనసరిహద్దులలో ఇప్పుడుఎదుర్కొవలసి వస్తున్న ప్రమాదం దృష్ట్యా, రక్షణశాఖ అంచనాలు రూపొందించబడ్డాయని ఆర్థికమంత్రి తెలియచేశారు. పరిస్థితులనుబట్టి అవసరమయితే, ఇంకా ఎక్కువ సొమ్మును మంజూరు చేయవలసిందని సభను కోరవచ్చునని కూడా ఆయన చెప్పారు. దేశ రక్షణకు గాను అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడంలో సభలోని అన్ని వర్గాలవారి మద్దతూపరిపూర్ణవిశ్వాసికలిగిస్తుందనడంలో తన కెట్టిసందేహమూ లేదన్నారు ఆర్థిక మంత్రి.

తంతి తపాలాశాఖ

సాధారణ రెవిన్యూలకు సంబంధించినంతవరకూ, రైల్వేశాఖ ప్రతిపత్తినే తంతి, తపాలా శాఖకుకూడా వచ్చే సంవత్సరమునుంచి కల్పించాలని నిర్ణయించబడింది. సంవత్సరములో సగటు పెట్టుబడిపై రైల్వేలకు వర్తించే రేటు ప్రకారమే, భవిష్యత్తులో తంతి, తపాలాశాఖ కూడా సాధారణ రెవిన్యూ కాతాకు తనవాటా చెల్లిస్తుంది తక్కిన మిగులును తన రిజర్వులను, ముఖ్యముగా పునరావృత్త రిజర్వు నిధిని అధికము చేసుకునేందుకు ఆ శాఖదే వుంచుకుంటుంది.

పేకమీషను సిఫార్సులు

ఇదివరకే మంజూరుచేసిన తాత్కాలిక సహాయముతోసహా వేతన నిర్ణాయక సంఘము సిఫార్సులను అమలు జరిపేందుకు మొత్తముమీద ప్రభుత్వానికి సాలీనా రూ. 44 కోట్లు ఖర్చవుతుంది. చివరకు ఆ మొత్తము సాలుకు రూ. 55 కోట్లకు పెరుగవచ్చు. ప్రభుత్వము ఆమోదించిన సిఫార్సులు 1959 జులై 1నుంచి అమలులోకి వస్తాయి. అయితే, చెల్లింపులన్నీ 1960-61లోనే జరుగుతాయి కాబట్టి జరుగుతున్న సంవత్సరపు సవరించిన అంచనాలలో అందుకు కేటాయింపు జరగలేదు. ఇందుకుగాను కొత్తసంవత్సరపుబడ్జెటులో సాలుసరి కేటాయింపుకంటే ఎక్కువ మొత్తమే చేరింది.

పెట్టుబడి వ్యయం

జరుగుతున్న ఆర్థిక సంవత్సరానికి సవరించిన పెట్టుబడి అంచనాలు యిప్పటి అంచనాల ప్రకారము రూ. 362.85 కోట్లు. ముఖ్యముగా రెండు విభాగాలకొంత పొదుపు జరిగింది. రైల్వేలు మొదట్లో అనుకున్న రూ. 121.81 కోట్ల బదులు యిప్పుడు రూ. 85.03 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నాయి. ఆహార ధాన్యాల కొనుగోలుమీద మొత్తం ఖర్చు రూ.21.01 కోట్లవరకూ తగ్గింది.

ప్రణాళికా వ్యయం 889 కోట్లు

ప్రణాళికా నిర్వహణకు వచ్చే సంవత్సరపు అంచనాలలో మొత్తము రూ. 889 కోట్లు కేటాయించబడిందని ఆర్థికమంత్రి చెప్పారు. ఇందులో రూ. 173 కోట్లు రెవిన్యూ బడ్జెటులోను రూ. 716కోట్లు పెట్టుబడి బడ్జెటులోను కేటాయించడము జరిగింది. కాగా ఇందులో రెవిన్యూ బడ్జెటులో రూ. 64 కోట్లు, పెట్టుబడి బడ్జెటులో రూ. 175 కోట్లు రాష్ట్రాలకు సహాయము కోసం ఉద్దేశించబడింది. ఇవికాక స్వంత వనరులనుంచి రైల్వేలు రూ.34.00కోట్లు, రాష్ట్రాలు రూ 251కోట్లు వెచ్చిస్తాయి. అందు వచ్చే సంవత్సరములో మొత్తం ప్రణాళికా వ్యయం రూ. 1,174కోట్లు ఉంటుంది.

రు. 250కోట్లు ఋణసేకరణ: బహుమతి బాండ్లు

ఈసంవత్సరము ప్రభుత్వ ఋణసేకరణ కార్యక్రమము విజయవంతమైనదని చెబుతూ యీ సంవత్సరములో మార్కెటు ఋణాలద్వారా రూ.250 కోట్లు సేకరించడము జరిగినదని ఆర్థిక మంత్రి వెల్లడించారు. బహుమతి బాండ్లను జారీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించారనీ, వచ్చే ఏప్రిల్ నుంచీ ఆ బాండ్లు విక్రయిస్తారనీకూడ చెప్పారు. ఆబాండ్లు బేరర్ బాండ్ల రూపములో జారీచేస్తారు. అవి రెండు రకాలుగా వుంటాయి. ఒక దాని విలువ 100 రూపాయలు. రెండవ దానివిలువ 5 రూపాయలు వాటిపైన వడ్డీలేదు. ఆ బాండ్లు తీసుకున్న తేదీనుంచి అయిదు సంవత్సరాల తర్వాత వాటికి సొమ్ము యిచ్చి వేస్తారు. ఆబాండ్ల స్వంత చార్లు ఆ గడువులో మూడు నెలల కొకసారి తీసే బహుమతుల పోటీలో పాల్గొంటారు. వాటిపై అదాయపు పన్ను వుండదు.

చిన్న మొత్తాల పొదుపుద్వారా రు. 90 కోట్ల సేకరణ

చిన్న మొత్తాల పొదుపు కార్యక్రమం విషయంలో యిటీవలి సంవత్సరాలలో క్రమాభివృద్ధి సాధించబడినదనీ, యీసంవత్సరం ఆరిత్యా వసూలయ్యే నికరపు మొత్తం రూ. 82 కోట్లకు పెరుగగలదనీ, బడ్జెటుఅంచనా రూ. 85 కోట్లనీ, వచ్చే సంవత్సరంలో రూ. 90 కోట్ల వరకూ వెళ్ళగలదనీ ఆర్థికమంత్రి అన్నారు.

విదేశ సహాయం 862 కోట్లు

వచ్చే సంవత్సరం విదేశ సహాయం రూ. 862కోట్లు వుండగలదనీచెప్పారు. వర్తమానసంవత్సరం లోవిదేశాలనుండి లభించిన సహాయాన్ని సమీక్షిస్తూ ప్రపంచ బ్యాంకుకు అనుబంధమైన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నెలకొల్పాడానికి ప్రపంచ [illegible]

మద్యనిషేధంపూర్తిగా విఫలమైనది

ఫలితంగా శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడుతున్నదని శ్రీ కృష్ణావతారం వివరణ

బడ్జెటుపై సాధారణ చర్చకు నేడే ఆర్థికమంత్రి జవాబు

హైదరాబాద్, ఫిబ్ర 29

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 1960—61సంవత్సరపు బడ్జెట్‌పై నాల్గో రోజున సాధారణ చర్చ నేడు కొనసాగించ బడినప్పుడు

ఆర్థిక పరిస్థితి సమీక్ష

నడుస్తున్న సంవత్సరంలో దేశ ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ ఆర్థికమంత్రి యీక్రిందివిషయాలు వెల్లడించారు:- జరుగుతున్న సంవత్సరంలో వ్యవసాయ ఫలసాయం బాగా ఉత్పత్తి అయ్యే అవకాశాలు కల్గిస్తున్నాయి. వర్తమానసంవత్సరంలో ఆహారోత్పత్తి 1958-59లోవలెనే ఉన్నత స్థాయిలో ఉండగలదని ఆశించబడుతోందిఅయితే ముడిపత్తి, ఇనుము పంట కొంత తగ్గవచ్చును. పారిశ్రామికోత్పత్తిసుమారు 7.4శాతం పెరిగింది. ఇనుము, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి గణనీయముగా పెరిగింది. అనేక పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యంకూడా పెంపొందించబడింది. యంత్రాలు, పరికరాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించబడుతోంది. భారతదేశంలో వ్యాపార నౌకాబలం క్రమంగా అభివృద్ధి పొందుతోంది. విలువైన బ్యాంకు ఖాతాలో ఉన్న విదేశ మారకనిల్వలు వర్తమాన సంవత్సరములో ఎక్కువ హరించిపోకుండా యథాస్థాయిలో నిలిచి ఉన్నాయి.

ఎగుమతులవల్ల ఆదాయం పెరిగింది. దిగుమతులు తగ్గాయి. కాబట్టే మన విదేశ మారక ద్రవ్యపునిల్వలు యీలా స్థిరంగా ఉండడానికి ముఖ్య కారణం మనకు విదేశసహాయంమునుపటికంటే అధికంగా అందడమే. ద్రవ్యసరఫరా, పరపతి పోకడలనుబట్టి చూస్తే మన ఆర్థికవ్యవస్థ బలియంగా,అభివృద్ధిపొందుతున్నట్టే తోస్తున్నది. స్టాకుమార్కెట్లు యించుమించు ఏడాది పొడుగునా హెచ్చుదల చూపుతూనే ఉన్నాయి.

ఈసంవత్సరంస్వదేశంలో ధరవరల పోకడలనుజాగ్రత్తగా కనిపెట్టిచూడాలనీ. ఎగుమతులు పెంపొందించేకృషిని మరింత వేగంగా నిర్వహించేందుకు ఖర్చు పొదుపుగా వుంచుకోవాలనీ ఈ విషయాలన్నిటినిబట్టే తెలుస్తోంది. గత కొద్దిసంవత్సరాలలోనూ పెట్టిన పెట్టుబడులు ఫలితాలనిస్తున్నాయి. వచ్చే సంవత్సరాలలో ఉత్పత్తి చాలా పెరుగుతుందని మనం అనుకోవచ్చు. స్వదేశంలో వాడడానికీ, పెట్టుబడికి గిరాకీలు హెచ్చుతున్నాయి. యీ పరిస్థితిలో ఉన్నసప్లయిలకు మించి మొత్తం మీద గిరాకీ పెరిగి పోకుండా వీలైనంతవరకూ చూడడం అవసరం.

తన ప్రసంగాన్ని ముగిస్తూ ఆర్థిక మంత్రి ద్వితీయ ప్రణాళిక ఆశరుకు అభివృద్ధి వేగం యథాపూర్వకంగా వుండేటట్లు చేయడమేగాక, ఆ వేగం యింకాపెరిగేట్లు చూడడం చాలా అవసరమని చెప్పారు. తృతీయ పంచవర్షప్రణాళిక కర్తవ్యమేఅది-ఇది ఫలప్రద మవ్వాలంటే వ్యవసాయోత్పత్తిని పెంపొందించడం మొదటి అవసరం. [illegible] యితర రంగా [illegible] తీయ [illegible] నేళ్ళ [illegible]

వ్యవసాయ పనులకు ధన సహాయము చేయడానికి వ్యవసాయ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని శ్రీవంగల్లు కోదండరామరెడ్డి (కాం). వ్యాపార అభివృద్ధికి దోహదంచేసే వాణిజ్య ఆర్థిక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని శ్రీ బి. వి. గురుమూర్తి (కాం). సూచించారు.

శ్రీమన్ కిశాంబి వెంకటకృష్ణావతారం (ప్రజా పార్టీ) రాష్ట్రంలో మద్యనిషేధం విఫలమైనదనీ, మద్యనిషేధాన్ని అమలుజరిపే బాధ్యతను పోలీసులకు అప్పగించడంవలన రాష్ట్రములో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించినదనీ అన్నారు.

శ్రీ కొమ్మూరు సీతయ్య గుప్త (కాం). తెలంగాణ ప్రాంతంలో కూడ దశలవారీగా మద్య నిషేధాన్ని అమలు జరపాలన్నారు.

పరిపాలనలో అవినీతిని నిరోధించడానికి సరుచర్యల్ని చేకొనాలనీ, పెరిగిపోతున్న తిండిగింజల ధరల్ని అదుపులో పెట్టాలనీ చాలమంది సభ్యులు సూచించారు. నేడు 15మంది సభ్యులు ప్రసంగించారు. రేపటితో సాధారణ చర్చ ముగుస్తుంది. రేపే ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సాధారణ చర్చకు సమాధానమిస్తారు.

శ్రీపోల్సాని నర్సింగరావు (కాం). పారిశ్రామిక కార్మికుల సంక్షేమానికి కార్మికసంక్షేమ నిధిని నెలకొల్పి రాష్ట్రంలో పారిశ్రామిక శాంతిని పరిపోషించాలన్నారు. ప్రభుత్వ శాఖలలో అవినీతి పెచ్చు పెరిగి పోతున్నదన్నారు.

శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి (కాం). ప్రభుత్వం రైతులకు తగుసౌకర్యాలు చేసి అధికోత్పత్తికి దోహదం చేయాలన్నారు.

శ్రీ ఎన్. పెద్దన్న (కమ్యూ). బాధ్యతగల కాంగ్రెసు నాయకుల ఉద్రేకపూరిత ప్రసంగాల వలన రాష్ట్రములో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదన్నారు.

శ్రీ బి. వి. గురుమూర్తి (కాం). రాష్ట్రంలో కొన్ని భారీ పరిశ్రమల్ని స్థాపించేటట్లు కేంద్రానికి నచ్చచెప్పాలన్నారు.

శ్రీ మతి టి. లక్ష్మీ కాంతమ్మ (కాం). రాష్ట్ర మంత్రివర్గంలో ఒక మహిళను చేర్చుకొన్నందుకు సింజీవయ్య మంత్రివర్గాన్ని అభినందించారు.

శ్రీమీర్ అహ్మదలీఖాన్ (కాం), శ్రీ డి. హనుమంతరావు (కాం), శ్రీ ఉప్పల మబ్బూర్ (కమ్యూ), శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం), చింతఅపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తి రాజు (కాం), శ్రీ నిచ్చెర్ల రాములు (స్వతంత్ర), శ్రీ మంతెన వెంకటసూర్య సుబ్బరాజు (కాం) శ్రీ పి. వెంకటరమణప్ప (కాం) గూడ ప్రసంగించారు.

అల్యూమినియం, సైకిల్ విడిభాగాలు, మోటార్లు, పట్టువస్త్రాలపై

వ్యక్తిగతమైన ఆదాయపు పన్ను రేట్లలో మార్పు లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు పార్లమెంటులో 1960-61 సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ రు. 23.53 కోట్లు అదనపు ఆదాయం వచ్చే 8 కొత్త ఎక్సయిజు సుంకాలను ప్రకటించారు. వ్యక్తిగత ఆదాయం పన్ను రేట్లలో మార్పులేదు. కంపెనీలపై సంపదపన్ను రద్దవుతుంది. అదనపు డివిడెండ్లపైనే పన్నుంటుంది. కొత్తపన్నుల వివరాలివి:

1. తగరపు రేకులు, తగరము పూసిన యినుప రేకులపై మెట్రిక్ టన్ను ఒకటికి రూ. 200 సుంకము. 2. దుక్క ఇనుముపై మెట్రిక్ టన్ను ఒకటికి రూ. 10 సుంకం. 3. అల్యూమినియం రేకులు, గుండ్రని రేకులపై మెట్రిక్ టన్ను ఒక్కంటికి రూ. 500 సుంకం, 4. రవాణా శకటాలలో ఉపయోగించే అన్ని రకాల అంతర్వ్యవస్థ యంత్రాలపై విలువను బట్టి 10 శాతం సుంకం, రవాణాకుకాక పారిశ్రామిక వ్యావసాయిక ప్రయోజనాల నిమిత్తం ఒక చోట స్థిరంగా నెలకొల్పి వాడుకొనే అంతర్వ్యవస్థ యంత్రాలపై విలువను బట్టి 5 శాతం పన్ను. 5. కొన్ని ముఖ్యమైనసైకిలువిడిభాగాలపై పన్ను ప్రతి ఫ్రీ ఫ్లీలు పైన 2 రూ; ప్రతి రిమ్ముపైన రూ. 4. 6. ఎలెక్ట్రిక్ మోటార్లు, వాటి విడిభాగాలపై విలువను బట్టి 5 శాతం మొదలు 15 శాతం వరకు సుంకం. 7. ఎక్స్‌పోజు చేసిన సినిమా పాజిటివ్ ఫిల్ములపై, ఫిల్ము రకాన్ని బట్టి, మీటరుకు 10 నయాపైసలనుంచి మీటరుకు 50నయాపైసల వరకు సుంకం. 8. పట్టు వస్త్రాలపై చదరపు గజానికి 30 నయాపైసల సుంకం.

ప్రస్తుతం ఉన్న రేట్లలో సర్దుబాట్లు

అన్ని రకాల మోటారుబళ్లపై విలువనుబట్టి నూటికి 15 వంతుల వరకూ సుంకం విధింపు. శుద్ధి చేసిన డీజిల్ నూనెపై ఎక్సైజుపన్ను ప్రాతిపదిక రేటు ఇంపీరియల్ గ్యాలనుకు 25 నయాపైసలు హెచ్చింపు. యంత్రాలతో తయారు చేసిన కాలిజోళ్ల మడమలూ అడుగు భాగాలు కొయ్య- కొయ్యతో గాని తోలుతో గాని చెయ్యనివి - విలువనుబట్టి 15 శాతం ఎక్సైజు సుంకము, పెక్సుపైల్సువిషయంలోనారవస్త్రాలు నూలుతో తయారయ్యే వస్త్రాల ముక్కలు, అంటే రద్దువస్త్రాలపైన గల పన్నుస్తుతం వున్న పూర్తి మినహాయింపు తొలగించబడుతుంది. వస్త్రపు ముక్కల నిర్వచనం యిప్పుడు సవరించబడుతున్నది. విద్యుచ్ఛక్తిపంఖాలు బల్బులు, బ్యాటరీలపై ప్రస్తుతం గల సుంకాలు - విడిభాగాలపై పన్ను సరిపడినంత పెంచుచూ - నూటికి 50 వంతులు పెంచుతారు.

కస్టమ్సు సుంకం, ఎక్సైజుసుంకాలలోని మార్పులను పురస్కరించుకొని, సారా మొదలైన మద్యపానీయాలపై అవసరమైన సందర్భాలలో అనురూపమైన నిష్పత్తిలో దిగుమతి సుంకం విధించడానికి అవకాశం కల్పించబడుతోంది.

ప్రత్యక్ష పన్నులు

వ్యక్తిగత ఆదాయపు పన్ను రేట్లలో మార్పులు ఏమీ చేయడం లేదు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీలపై సంపద పన్ను అదనపు డివిడెండ్ల పన్ను రద్దుచేయబడుతున్నాయి.

పన్నుల విషయములో కొత్త పారిశ్రామిక సంస్థలకు ఇప్పుడున్న మినహాయింపు మరో ఆయిదు సంవత్సరాల పాటు కొనసాగించబడుతుంది.

పన్ను మినహాయింపులకు సంబంధించినంతవరకూ, ధర్మార్థమిచ్చిన విరాళాలపై పరిమితిని మొత్తము ఆదాయములో 5 శాతంనుంచి 7 1/2 శాతంకు పెంచాలని తలపెట్టబడింది.

పన్నుల ప్రతిపాదనలను రూపొందించేటప్పుడు వచ్చే సంవత్సరపు రక్షణావసరాలను మాత్రమే గాక మున్ముందు అవసరాలనుకూడ దృష్టిలో పెట్టుతున్నామని ఆర్థిక మంత్రి తెలియజేశారు. తృతీయ పంచవర్ష ప్రణాళికా అవసరాలను దృష్టిలో పెట్టుకునే పన్నుల విధానము ప్రాతిపదిక విస్తృతము చేశారనీ, ప్రత్యక్ష పన్నుల విధానము గరిష్ఠ మొత్తము లభించేటట్లుగా నిరంతరం సమీక్షించబడుతుందనీ, పన్నుల విస్తరణ హెచ్చుగా పరోక్ష పన్నుల విధానము ద్వారానే జరగాలనీ ఆర్థిక మంత్రి తెలియ జేశారు.

బడ్జెటును ప్రతిపాదించిన వెంటనే ఆర్థికమంత్రి లోకసభలో ఆర్థికబిల్లుకు ప్రతిపాదించారు.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు మృతి

మద్రాసు, ఫిబ్ర 29

ఆంధ్రప్రముఖుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు తన 77 వ ఏట నేటి సాయింత్రం యిక్కడ కన్నుమూసి పోయారు.

ఆయన కొంతకాలంగా జబ్బుపడి చికిత్స పొందుతున్నారు. లోగడ మద్రాసు శాసనమండలి సభ్యులు.

ఇప్పటివరకూ హైద్రాబాదు హిమాయత్‌నగర్‌లో 3-6-209వ నెంబరు ఇంటిలో పనిచేస్తున్న నెటిల్మెంట్స్ సర్వే, ల్యాండ్ రికార్డు డైరెక్టరు కార్యాలయం ఇప్పుడు నాంపల్లిస్టేషను రోడ్డుపైగల 3-17-659వ నెంబరు భవనంలోకి మార్చబడింది: డైరెక్టరు, ఆయన పి. ఎ. ల టెలిఫోను నెంబర్లు దిగువ ఇవ్వబడినవి. డైరెక్టరు టెలి నెం. 5968, పి. ఎ. టెలి నెం. 5943.

చౌ ఇండియా రానున్నందుకు నెహ్రూ సంతోషం

చైనాప్రధానిలేఖ ప్రతిని ఉభయ సభలకు అందచేస్తూ భారతప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 29

సరిహద్దు వివాదాన్ని గూర్చి సంప్రదింపులకు భారత దేశానికి రావలసినదిగా తాము పంపిన ఆహ్వానాన్ని చైనా ప్రధాని చౌ ఎన్ లే అంగీకరించడం పట్ల ప్రధాని నెహ్రూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. త్వరలో ఏప్రిల్ నెలలో వారి రాకకై లేదీ నిర్ణయింపబడగలదని ఆశించారు.

చైనా ప్రధానినుండి అందిన సమాధానాన్ని రాజ్యసభముందు ఉంచుతూ చైనీస్ రాయబార కార్యాలయపు కోర్కెపై ఆ లేఖ ప్రచురింపబడిన దన్నారు. ఏప్రిల్‌లో తాములండన్‌కు కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళవలసి ఉన్నదనీ ఐనా అది ఏప్రిల్ చివరిభాగంలో తగులగలదని వివరించారు. శ్రీ నెహ్రూ ఏప్రిల్ 30వ తేదీన లండన్ వెళ్లుతారు.

లోకసభకుగూడా చైనా ప్రధాని పంపిన సమాధానాన్ని అందచేస్తూ నెహ్రూ ఇట్టి ప్రకటననే చేశారు. తాము సంతోషాన్ని వ్యక్తం చేయడం మినహా ప్రస్తుతం ఇంకా ఏమీ చెప్పలేమన్నారు. చౌ ఎన్ లేకు ఆతిథిమర్యాదలతో యథాతథ్యూర్వంవలె స్వాగతం ఇవ్వబడగలదన్నారు.

రష్యాకు భారత ఎగుమతుల హెచ్చు గుదల

195[illegible] రు. 25.61 కోట్లమేరకు

[illegible] 29 [illegible] లో భారత [illegible] సోవియటు [illegible]న్నదని నేడు [illegible] ఉపమంత్రి శ్రీ [illegible]రు. [illegible]నియన్ మనకు [illegible]ంతవరకు కోటి [illegible]ల్లించడమైనదని ఇది ఎగుమతుల హెచ్చింపుకు వాడబడినదని భగవత్ వివరించారు. తొలుత సోవియటు యూనియన్‌కు మన ఎగుమతులు రు. 12 కోట్ల మేరకు ఉండేవని అవి 1959లో రు. 25.61 కోట్లకు పెరిగాయని అన్నారు. సోవియటు యూనియన్‌కు చేనేత వస్త్రాలు ఎగుమతి చేయబడే అవకాశాలున్నాయని అన్నారు.

సిద్ధమకరధ్వజ మాత్రలు

వీనియందు బంగార మధికముగా కలియును. కావున క్షయ, దగ్గు ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, శుక్లప్రమేహము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నిశ్చయముగ నశింపజేయును. మరియు పక్షవాతము, జీర్ణించిన సవాయి వ్యాధులు, జీర్ణించిన పగ వ్యాధులు, బలహీనత వాత వ్యాధులు, ఉన్మాదము, అకీర్ణము, గుక్కిళ్లుంటుట మొదలగు వ్యాధులను ఉపశమింప జేయును. రక్తశుద్ధిని జేయును. శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింపజేయుననుటలో చెంతమాత్రము సందేహములేదు.

వీనిని రాత్రౌషధముగ సేవించునెడల భోజనమైన వెంటనే తాంబూలముతో సేవింపవలయును. ఇది నాడికి పుష్టిని కలిగించును. రక్తవృద్ధిని రక్తశుద్ధిని జేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్ఠమైనదగుటచే శుక్ల దోషములను ఆర్తవ దోషములను పోగొట్టి సంతానము లేనివారికి గూడ సత్సంతానము కలిగించును. సవాయిగాని, పెగ్గాని జీర్ణించుటచే, కలిగిన ఋతుశూల గర్భస్రావములు, నేత్రములు ఎఱ్ఱగ నుండుట, శరీరము వెచ్చగ నుండుట, చేతులు నల్లగనుండుట, గర్భములు తరచుపోవుట, పుట్టిన పిల్లలు తరచు మృతిపొందుచుండుట మొదలగు వానిని నిస్సందేహముగా నశింపజేయును.

40 మాత్రలు రు. 15-0-0 లు.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్
రాజమండ్రి.

సెంట్రల్ రైల్వే
టెండర్ ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు నిర్ణీతమైన ఫారాలలో టెండర్లు 22-3-60 తేదీ మధ్యాహ్నం ఒంటిగంటవరకు స్వీకరించబడుతాయి.

	పనియొక్క ఖర్చు అంచనా	ధరావతుగా చెల్లించవలసినడబ్బు
లాలగూడపాపులవద్ద ఓవర్ కేరేజి రిపేరు లైన్సు కవర్ చేయడానికి ఉత్తర వైట్ గ్లేజింగ్ సరఫరా మరియు యేర్పాటు మరియు ఉక్కువర్కు సరఫరా మరియు ఫ్రిక్షేషన్.	రు. 1,10,000	రు. 2,750

ఉత్తర్వులు పొందిన తేదినుంచి పని ప్రారంభించి అరు నెలల లోగా పనిని పూర్తిచేయాలి.

ఇతర వివరాలు టెండర్ ఫారాలు రు. 2 లు చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ ("కన్‌స్ట్రక్షన్" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుంచి పొందవచ్చును.

పంచాయతీ సమితి సభ్యుల శిక్షణ శిబిరం

మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగం

నల్లగొండ, ఫిబ్రవరి 29

నారాయణ్‌పూర్, చౌటుప్పల బ్లాకుల ఆధ్వర్యం క్రింద చౌటుప్పలలో పంచాయతీ సమితి సభ్యులశిక్షణ శిబిరం నిర్వహింపబడింది. ప్రజాశిక్షా, అభివృద్ధి, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గురువారం నాడు శిక్షితులనుద్దేశించి ప్రసంగించారు.

ఈ శిబిరానికి ఫిబ్రవరి 22వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు.

ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ పథకం ప్రధానోద్దేశం అన్ని అధికారాలు పంచాయతులకు దత్తం చేయాలన్న దేనని ఎన్నికైనప్రతినిధులు తమ సమస్యలను గ్రామ సభలో చించి పరిష్కరించుకోవాలని శ్రీ రంగారెడ్డి అన్నారు. ఈ పథకానికి గ్రామ పంచాయతీ ప్రాథమిక యూనిట్ అనీ, బ్లాకు స్థాయిలో, జిల్లా స్థాయిలో సమితి, పరిషత్తులుకూడా నిర్వహించ బడుతాయనీ మంత్రి పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను ఈ సంస్థలు చేపట్టాలనీ గ్రామీణులలో అభిరుచిని కలిగించి ఈ పథకం విజయవంతం కావడానికి వారు కృషిచేయవలసి ఉంటుందని మంత్రి అన్నారు. ప్రజలుప్రతిదానికి ప్రభుత్వంపై ఆధారపడరాదనీ వారి సమస్యలను పరిష్కరించుకోడానికి అవసరమైన సాంకేతిక సలహాలను, పర్యవేక్షణ ప్రభుత్వంఇవ్వగలదనికూడా మంత్రి అన్నారు.

పంచాయతీ అధ్యక్షులనుద్దేశించి ప్రజాశిక్షామంత్రి మాట్లాడుతూ ఒక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతులను తయారుచేసి, వాటి అవసరాలను, అవకాశాలను వినియోగించుకొని వారు వాటిని స్వయం సమృద్ధం అయ్యేట్టు గ్రామంలో సాధించాలని అన్నారు. గ్రామ ప్రణాళికలను అమలు పరచడంలో బ్లాకు సిబ్బంది సహాయపడగలదని ఆయన శిక్షితులకు తెలియజేశారు. గ్రామ పంచాయతుల గడువును 3 సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలకు పొడిగించబడిందనికూడా ప్రజాశిక్షామంత్రి ప్రకటించారు.

ఈ శిక్షణ శిబిరం నాయకుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి మంత్రికి స్వాగతమిచ్చారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

చౌటుప్పల పంచాయతీ సమితిఅధ్యక్షులు శ్రీ గున్న అనంతరెడ్డి ఈశిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.

లఘు పరిశ్రమలమంత్రి శ్రీకొండా లక్ష్మణ్ "భారత రాజ్యాంగం"పై శిక్షితులనుద్దేశించి మాట్లాడుతూ సోషలిస్టు సమాజాన్నిగూర్చి పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఎరువుల ఫ్యాక్టరీ ఆవశ్యకత

నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షుని అపీల్

నల్లగొండ, ఫిబ్రవరి 29

నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ఎరువుల ఫ్యాక్టరీ ఆవశ్యకత చాలా కలదని, ప్రతి సంవత్సరం కెమికల్ ఫర్టిలైజర్ల అవసరం పెరిగిపోతున్నదని అన్నారు.

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో ఒక ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదనీ సంవత్సరానికి 80,000 టన్నుల నత్రజనిని ఉత్పత్తిచేయగలశక్తి దానికి ఉంటుందనీ, దాని నిర్మాణానికి రూ. 24 కోట్లు అవుతుందని అంచనా వేయబడిందనీ వీరు తెలిపారు. రూ. 35 కోట్లు విలువచేసే వాటాలు ప్రైవేటు వర్గాలు కొనవచ్చునని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీ పేర్లు విడుదల చేయబడటం తడవుగా ఈ జిల్లాలోని ప్రగతి దృక్పథం గల రైతులు ఆ అవకాశాన్ని వినియోగించుకొని తమంతట తాము వాటాదార్లు కావచ్చునని ఆయన తెలిపారు.

6 వ సంయుక్త వారము

పునర్వా రేణుకాదేవి (పరిటురామపురం) మహోత్సవం

తారాగణం : గుమ్మడి, రమణారెడ్డి, రాజనాల, జి. వరలక్ష్మి.

దీపక్ మహల్ చిత్ర

హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30 గం॥

— ఈస్ట్ ఇండియా రిలీజ్.

(Nima)

వికారి సం॥ ఫాల్గుణ శు॥ చవితి ఆ 10-7 నేవతి కి 11-5 వర్తమాన తేదీ (శాలివాహన శకము: 11-12-1881) 1960 మార్చి 1 మంగళవారము

"కోపంలేమి, సత్యానుసరణము నిజసార సరవిలాసము, మచితా గోపీనమద్రోహం బవనీపాలక సర్వవర్ణ నియతగుణంబుల్"

— శాంతి

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 1

మంగళవారము

వెనుకబడిన దేశాల అభివృద్ధి

ప్రపంచమును యీ నాడు కబళించుచున్న అనేక సమస్యలకు ప్రధాన కారణములలో నొక్కటి హెచ్చు సంఖ్యగల దేశాలు వెనుకబడియుండుట యని చెప్పవచ్చును. వివిధదేశాల ప్రస్తుత ఆర్థిక సామాజిక పరిస్థితిని అవలోకించినప్పుడు, వీనిలో అనేకము చాల వెనుకబడి యున్నవని చెప్పవచ్చును. ఇటువంటి దేశాలు యెక్కువ ఆసియా, ఆఫ్రికా ఖండాలలో కనుపించుచున్నవి. ఈ దేశాలలోని ప్రజల దరిద్రము అపారముగా నున్నది. ఇందులో కొన్ని దేశాలు యీ మధ్యనే స్వాతంత్ర్యము పొందినవి; మరి కొన్నిదేశాలు స్వాతంత్ర్యమును వాంఛించుచున్నవి. మొత్తము మీద యీ దేశాలన్నియును విదేశాల ప్రాబల్యమునుండి విమోచనము పొంది, తమదేశీయులైన ప్రజల అభివృద్ధికొరకు కృషిచేయవలసిన ఆవశ్యకత కలదు. భారతదేశము యీసంవత్సరము తరువాత పారిశ్రామిక దేశముగా రూపొందు అవకాశము కలదనియు, భారతదేశ పారిశ్రామికాభివృద్ధి ప్రగతిని యింకను త్వరితము గావించవలసియుండుననియు ఆయన చెప్పినమాటలు మనప్రభుత్వము గమనించగల దని ఆశించుచున్నాము.

వెనుకబడిన దేశాలలో భిన్నమైన అభివృద్ధిదశలు గోచరించుచున్నవి. కొన్ని చాల తక్కువ ఆదాయాలు మరియు ఆర్థిక పుష్టి కలిగిన దేశాలు; మరి కొన్ని మధ్యతరగతి అభివృద్ధి దశలోనున్న దేశాలు; ఇంకొక కొన్ని పారిశ్రామికముగా అభివృద్ధికొరకు కృషి చేయుచు సత్వరభవిష్యత్తులో ప్రథమ శ్రేణిని అందుకోగలిగినదేశాలు. వీని యన్నింటికి తగినవిధముగా యీ ఆర్థిక సహకారము లభించవలసియుండును. మొత్తముమీద ప్రపంచస్థాయిలో వెనుకబడిన దేశాల అభివృద్ధి మిక్కిలి మందముగా జరుగుచున్న దని మిస్టరు హాఫ్మన్ తెలిపినారు. ఈ అభివృద్ధి మరికొంత త్వరితము గావించవలసిన ఆవశ్యకత కలదు. భారతదేశము యీసంవత్సరము తరువాత పారిశ్రామిక దేశముగా రూపొందు అవకాశము కలదనియు, భారతదేశ పారిశ్రామికాభివృద్ధి ప్రగతిని యింకను త్వరితము గావించవలసియుండుననియు ఆయన చెప్పినమాటలు మనప్రభుత్వము గమనించగల దని ఆశించుచున్నాము.

రాయలసీమ జిల్లాలలో ఖనిజ సంపద

సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనకు తగు అవకాశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 29

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలో లభించే కాకిరాయి నిల్వలు ఆప్రాంతంలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు చాలినంతగా లేవని భారత భూతత్వ పరిశోధకశాఖకు చెందిన ఎస్. వి.బి.ఎస్. దర్ తెల్పుతున్నారు.

ఈప్రాంతంలో బారైట్, కాల్కారోస్ మాఫా, క్వార్టజ్, తెల్లబంకమన్ను, సున్నపురాయి లభించగలదు.

కర్నూలు అనంతపురం జిల్లాలు ఒకప్పుడు వజ్రాలకు ప్రఖ్యాతి వహించినవని వజ్రకారూర్‌లో వజ్రాలత్రవ్వకానికి చేయబడిన అన్ని ప్రయత్నాలు విఫలమైనాయని శ్రీదత్ తెల్పుతున్నారు. తనప్రాంతంలో వజ్రాల గనుల అన్వేషణకై మరోమారు క్రమబద్ధంగా ప్రయత్నం జరుపాల్సిఉన్నది.

ధర్మవరం కనుగుంది ప్రాంతాలలో బంగారు దొరికేఅవకాశాలుఉన్నాయి. కడప కర్నూలు జిల్లాల్లో సిమెంటు తయారీకి పనికివచ్చే సున్నపురాయి చాలా లభిస్తుంది. జమ్మలమడుగు కోయలకుంట్ల తాలూకాల్లో ఈనిల్వలు అధికంగా ఉన్న రవాణాసౌకర్యాలు లేవు. కర్నూలు చేతంచర్ల పద్మాంకమలాపురం గోపాలపురంలలోగల సున్నపురాతి నిల్వలు ఈ పరిశ్రమకు కొన్నివందల ఏండ్లవరకుసరిపోతాయి. ఐతే బొగ్గు గైప్సమ్ ఇతర ప్రాంతాల నుం[illegible] ఇక్కడికి తేవలసివస్తుంది.

పంచాయతీల క్రింద రాకపోకల సౌకర్యాల అభివృద్ధి

జిల్లా పరిషత్తులకు రోడ్ల మరమ్మతులకై గ్రాంట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 29

ఆంధ్ర ప్రాంతంలోని పంచాయతీ గ్రామాల రాకపోకల సౌకర్యాల అభివృద్ధి పరచుటకై వర్తమాన సంవత్సరంలో రు. 5 లక్షల అదనపు గ్రాంటును ప్రభుత్వం మంజూరుచేసినది. పంచాయతీల క్రింద ఉన్న ప్రాంతం, వానిజనసంతతిదరఅంశాల దృష్టిలో ఉంచుకొని స్థానిక పరిపాలన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ మొత్తాన్ని పంచుతారు. 1959-60 సంవత్సరానికై తెలంగాణా ప్రాంతంలో జిల్లా పరిషత్తులక్రింద ఉన్న రోడ్ల బాగుచేయించుటకు రు. 5 లక్షల ఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించినది. ప్రతి సంవత్సరం ఇదే మొత్తంలో గ్రాంటుఇవ్వబడగలదు.

రాష్ట్ర ప్లానింగ్ సమాచార శాఖల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు ఈ వివరాల పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

చిత్తూరు జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ కోర్కెపై ఆ జిల్లాలో రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వం రు- 309901 మంజూరు చేసినది. పశ్చిమ గోదావరి గూర్పు గోదావరి జిల్లాలలో వరదల వల్ల దెబ్బతిన్న ప్రదేశాలలో రోడ్ల బాగుచేయడానికి రు. 7 లక్షలు. వర్తమాన సంవత్సరంలో మంజూరు చేయబడినవి.

శ్రీ కాకుళం, విశాఖపట్టణం గూర్పు గోదావరి జిల్లాలలో చేరకు ఫ్యాక్టరీలకు వెళ్ళే రోడ్ల మరమ్మతుకై ప్రభుత్వం రు. 17 లక్షల అడ్వాన్సు గ్రాంటుగా మంజూరు చేసినది.

గీత పారిశ్రామికుల సమావేశము

హైదరాబాద్, ఫిబ్రవరి 29

హైదరాబాదు జిల్లా తాలూకా గర్భీలోగల గండిపేట గిర్దావరీ హల్కాలోని గీత పారిశ్రామిక కార్యాలయ ప్రారంభోత్సవము ఈ సంఘ అధ్యక్షులగు డాక్టర్ జి.విఠల్‌రావుచే ఖాజాగూడెమునందు జరుపబడినది తదుపరి తాలూకా సంఘపు టధ్యక్షులగు శ్రీ లక్ష్యయ్యగారి యధ్యక్షతన గీత పారిశ్రామికుల సమావేశము జరిగినది. 35 గ్రామముల ప్రతినిధులు హాజరైరి. తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ అడివయ్యగారు నివేదిక సమర్పించిరి.

జిల్లా సంఘాధ్యక్షులగు శ్రీ డాక్టరు గారు ప్రసంగిస్తూ నేడు గీత పారిశ్రామికుల యెదుర్కొనుచున్న క్లిష్ట పరిస్థితులను వివరించిరి. బకాయాల వసూళ్ళను గురించి ప్రభుత్వ వైఖరిని కఠినముగా విమర్శిస్తూ గీత పారిశ్రామికులకు గరిష్ట భూవసతి మరియు నివాస గృహమైనా మిగులునట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై గలదనిరి. మామూలాలు సహకారసంఘములకిచ్చు విషయమై ప్రభుత్వము వెల్లడించిన విధానమునకు ధన్యవాదములు నర్పిస్తూ ఏ గీత పారిశ్రామికుడును యీ అవకాశమును జారవిడుచుకోరాదనియు, ప్రతి గ్రామము నందును సహకారసంఘము లేర్పరచుకొనుటకు సిద్ధముగా నుండుడని హెచ్చరించిరి.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దయానంద గౌడుగారు మాట్లాడుతూ వ్యష్టి ప్రయత్నము కన్న సమిష్టి యత్నము లాభకరమనియు, అందరును సంఘటితమై సంఘమును బలపరచ వలసినదిగా కోరిరి, గ్రామ సంఘము లేర్పడుట యవసరమనిరి.

కర్నూలులో ప్రభుత్వ శిక్షణ కళాశాల

నూతనభవనానికి ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

కర్నూలు, ఫిబ్రవరి 29

ముఖ్యమంత్రి డి. సంజీవయ్య రు. 8.68 లక్షలతో ఇక్కడ నిర్మించబడే ప్రభుత్వశిక్షణ కళాశాలనూతన భవనానికి శంకుస్థాపనచేశారు. ఇండియాలో ప్రజాస్వామిక దేశంలో విద్యకు అ[illegible] ప్రాధాన్యం కలదని ఆదర్శవంతమైన ఉపాధ్యాయులు ఈరోజులలో మనకు అవసరం కావున శిక్షణ కళాశాలలు [illegible]శాలలు అధికంగా కావాలన్నారు.

ముఖ్యమంత్రి [illegible] ప్రదర్శనకు గూడా [illegible] చేశారు. వ్యవసా[illegible] మనదేశానికి ముఖ్య[illegible]నికి పశు సంపదను [illegible] అవసరం చాలాకల[illegible] మికంగా దేశం [illegible] ఉన్నా వ్యవసాయ[illegible] పదిక అని వివరించా[illegible]

రెండు వ్యాగన్ల ఉక్కు అక్రమఅమ్మకం

ప్రభుత్వంచే దర్యాప్తు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 29

సికింద్రాబాదుకు చెందిన ఒక వర్తకుడు రెండు వాగన్ల ఉక్కును, ఇనుము ఉక్కు కంట్రోలు ఉత్తర్వులకు విరుద్ధముగా ఒక బొంబాయి వర్తకుడికివిక్రయించిన ఉదంతం ఇటీవలే తెలియవచ్చింది. హాట్ రోల్డు స్ట్రిప్స్ అనబడే ఒకరకంఉక్కు నింపిన రెండు వాగన్లు జమ్షెడ్‌పూర్ నుంచి సికింద్రాబాదులోని ఒక వర్తకుడికి పంపించబడినవి. సరుకు 1960 జనవరి చివరి వారంలోసికింద్రాబాదుకు చేరింది. ఈవర్తకుడు రవాణా చేయబడే సరుకును గురించి ముందుగానే సమాచారం తెలియజేయబడానికి కంట్రోలు వస్తువుల డైరెక్టరు తాతా సంస్థతో చేసుకున్న ఏర్పాట్లు (తెలియక) సరుకు చేరిన సంగతిని స్టేట్ టైనెన్సింగ్ అధికారికి తెలియజేయకుండా మొత్తం సరుకును (సుమారు 42 టన్నులు) బొంబాయికి చెందిన వర్తకుడికి విక్రయించి, ఏ వాగన్లలో అయితే సికింద్రాబాదుకు సరుకువచ్చిందో అవే వాగన్లలో రవాణాచేశాడు.

ఈఉక్కుపై కంట్రోలు పున్నప్పటికి దీనివాడకం అంతగాలేదు. ఇటువంటి ఉక్కు కొన్ని వందల టన్నులు ఇదివరకే ఆంధ్రప్రదేశ్‌కి తెప్పించబడినది. ఇంకా కొంతసరకు కూడా రావలసివుంది. దీని సరఫరాకు పర్మిట్లు స్వేచ్ఛగా ఇవ్వబడుతున్నవి. కాబట్టి యీఅమ్మకంవలన రాష్ట్రానికి యీ సరకు కొరత ఏర్పడినట్లు పరిగణించవలసిన అవసరం కనబడనప్పటికీ ఇలా చేయడం ఇనుము, ఉక్కు కంట్రోలు ఉత్తర్వులక్రింద నేరంక్రిందికి వస్తుందికాబట్టి యీ విషయంలో దర్యాప్తు జరుగుచున్నది.

మారిషస్ దీవులకు తుఫాను దెబ్బ

లండన్, ఫిబ్ర 29

ఇండియా మహా సముద్రంలోని బ్రిటిష్ దీవులు తుఫానుకు గురియై పదిమంది చనిపోయారు. తుఫానువల్ల అధికంగానే నష్టం కలిగినదని చెప్పబడుచున్నది.

కృష్ణాలో కొత్త బస్సు మార్గాలు

బందరు, ఫిబ్రవరి, 29

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ 1960 మార్చి 1 నుంచి కృష్ణా జిల్లాలో గుడివాడ, పామర్రు, విజయవాడ గూడవల్లు, గుడివాడ, అవనిగడ్డ, విజయవాడ- కొడాలి-మచిలిపట్నంలలో కొత్త మార్గాలలో బస్సులు నడపడానికి నిర్ణయించారు. (స్టా.వి.)

శ్రీశైలములో మహారుద్రయాగము

శ్రీ బెల్లంకొండ స్వామిజీ వారి యాజమాన్యమున

ఒంగోలు, ఫిబ్రవరి 29

శ్రీశైల మహాక్షేత్రములో శ్రీ బెల్లంకొండ స్వామిజీ వారి యాజమాన్యమున 11 రోజులపాటు మహారుద్రయాగము జరుగును.

150 సంవత్సరముల క్రితము ఇదే యాగము హిమాలయ పర్వతములలోను దాదాపు 10 సం॥ క్రితం ఢిల్లీలోను జరుపబడినది. ఈ జరుగబోవు యాగము మూడవది

ఈ మహాయాగమునకు వివరములు కావలసిన వారు శ్రీ రామరావు వెంకటేశ్వరరావు. చంద్రమౌళినగర్, గుంటూరుకువ్రాసితెలిసికొనవచ్చును.

బర్మా పార్లమెంట్ ఎగువసభ ఎన్నికలు

88 స్థానాలకు పోలింగ్ నిర్వహణ

రంగూన్, ఫిబ్రవరి 29

బర్మా ఎగువసభ యొక్క 125 స్థానాలలోని 88 కు నేడు పోలింగ్ జరిగినది. షాన్ రాష్ట్రం నుండి ఈ సభకు 25 మంది సభ్యులనే ఎన్నుకోబడినారు. చిన్ రాష్ట్రం నుండి ఒకరు కాయా రాష్ట్రం నుండి ముగ్గురు ఎన్నుకోబడినారు. మొత్తం 13 నియోజక వర్గాలలో భద్రతాకారణాలవల్ల పోలింగ్ జరుపబడలేదు. రంగూన్‌కు సమీపంలోగల ఇన్‌సిన్ రాష్ట్రంలో కొన్ని కేంద్రాలలో తుది నిముషంలో పోలింగ్ ఆపబడినది. కొందరు ఓటరు తిరుగుబాటుదారులు దాడుల జరిపారు.

ఈ ఎగువసభ ఎన్నికలలోని యూను పక్షం గెలువగలదని అంతా భావిస్తున్నారు.

నీటి సరఫరా కార్యాదులు

హైదరాబాద్, ఫిబ్రవరి 29

హైదరాబాద్ నగరంలో త్రాగునీటి ప్రదేశంలో ఎప్పుడైనా నీటి సరఫరా నిలిచి పోవడం జరిగితే ఆ సంగతిని అవసరమైన చర్య తీసుకునే నిమిత్తం దిగువ పేర్కొనబడిన స్థానములలో దేనికైనా తెలియ జేయవచ్చును:

1. వార్డు ఎ. బి. సి. చిలకలగూడ (రిజర్వాయరు) ఫోను నెం॥ 6629.
2. వార్డు డి. ఇ. ఎఫ్. రెడ్‌హిల్స్ ఫోను నెం. 34554
3. సనత్‌నగర్, ఫతేనగర్ ఫతేనగర్ పిల్టర్ బెడ్స్ ఫోను నెం. 74690 [illegible] అంగర్ [illegible] యు. ఎ. ఎఫ్. బెడ్స్ [illegible] నెం. 2929
5. సిటీ సెక్షన్ అల్వాబాదు రిజర్వాయరు [illegible] నెం. 4720

ఈ కేంద్రాలకే కాకుండా ఆఫీసు వేళలలో అయితే డివిజను కార్యాలయానికి (ఫోను నెం. 4154)కి ఆతరువాత అయితే హైదరాబాదు వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇంటికి కూడా [illegible]ను చేయవచ్చు.

సర్వీసు & సెక్యూరిటీ కొఱకు

మీ మోటార్ వాహనములకు

వాన్‌గార్డు

తో

ఇన్స్యూర్ చేయండి:

★ తక్కువ ప్రీమియం.
★ మీ ఆదాయములను సమ్మకముగా పరిష్కరింపబడును.
★ అడేషణలులేని బోనస్‌రు హెచ్చుశాతము.

వాన్‌గార్డు ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్

(హెడ్డాఫీస్: సుద్దాసు)

స్థానిక బ్రాంచి:-

అఫ్‌జల్‌గంజ్, హైదరాబాద్-(దక్కన్)

శ్రీ శారదా బ్యాంకింగ్ కంపెనీ, లిమిటెడ్

(వాలంటరీ లిక్విడేషనులో) రాయ్‌చూర్.

ప్రకటన

శ్రీ శారదా బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్, రాయ్‌చూర్ (వాలంటరీ లిక్విడేషనులో) యొక్క వాటాదారుల సర్వసభ్య సమావేశమును, 1956 కంపెనీల చట్టము 496 సెక్షను ననుసరించి, 25-3-1960 శుక్రవారం సా॥ 4-0 గం॥ శ్రీ నారాయణరావు వి. తలికోట్ బి. ఎ. ఎల్ ఎల్. బి. గారి నివాసగృహమున గజగార్‌పేట, రాయ్‌చూర్‌నందు జరుపబడి, దిగువ వ్యవహారముల పరిష్కరించబడునని ఇందుమూలమున తెలియజేయనైనది.

(1) లిక్విడేటర్లు 31-12-1959 సంవత్సరముతో అంతమైన సంవత్సరమునకు నిర్ణీతఫారములో వారి అకౌంట్లజాబితాను సమావేశముముందు వుంచవచ్చును మరియు దానిలో వారిచర్యలు మరియు పై సంవత్సరములో మూసివేయుటకు చేసిన చర్యలను సభ్యులముందు వుంచవలెను, మరియు.

(2) పై చట్టము యొక్క 189 సెక్షనులో కోరబడిన నోటీసుప్రకారము కంపెనీల చట్టము యొక్క 546 సెక్షన్ (i) (బి) ప్రకారము విచారించి అవసరమని తోచేయెడల దిగువతీర్మానములను ప్రత్యేక తీర్మానములుగా అంగీకరించుట.

(ఎ) ప్రస్తుతమునకు అప్పులు & అడ్వాన్సుల రూపమునవున్న బాకీలను వసూలుచేయుటకుగాను చేసినప్రయత్నములన్నియు విఫలమైనతరువాత అట్టివాటిని పూర్తిగా తీసివేయుటకు లిక్విడేటర్ల అధికారము మరియు 31-12-1958 ఆఖరువరకు లెక్కలలో చూపబడిన రు. 16, 956/- 28-3-1959 న జరిపిన వాటాదార్ల సమావేశములో చెప్పబడినప్రకారము తీసివేయుటకు.

(బి) చెల్లించబడిన వాటాలమొత్తము లెక్కచూచి నతరువాత బ్యాంకుకు బాకీయున్నట్టి వాటాదారులతో పరిష్కారమునకు లిక్విడేటర్ల అధికారము మరియు 31-12-1959 సంవత్సరము వరకు అకౌంటులో పరిష్కరింపబడినట్టి బాకీలను సమావేశములో వుంచుటకు.

(సి) కరెంట్, సేవింగ్స్ లేక ఫిక్స్‌డ్‌డిపాజిట్లలో గడువు తరువాత గల బాకీలుగల డిపాజిటర్లకు బ్యాంకుచే చెల్లించవలసిన మొత్తమును సర్దుబాటుచేయుటకు లిక్విడేటర్ల అధికారము మరియు ఏ యితరపార్టీ అయిన బ్యాంకుకు చెల్లించవలసియున్న బాకీలకు అట్టి వారి నిశ్చయముపొందుట:-

(3) లిక్విడేషను సందర్భములో సమావేశములో వుంచబడినట్టి ఏ యితర విషయములైన చర్చించుట.

రాయ్‌చూర్, తేది: 20-2-1960

ఇ. సత్యఋషి, ఎస్. సి. ఎ.

నారాయణరావు వి. తలికోట్ బి. ఎ. ఎల్.ఎల్. బి.

మందసలో ఘోరమైన అగ్ని ప్రమాదం

ముగ్గురు స్త్రీలు, 5 పశువులు, వెయ్యి ఇండ్లు మంటలకు ఆహుతి

విజయవాడ, ఫిబ్రవరి 29

శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి కె. హరికృష్ణ చౌదరి నుండి అందిన సమాచారాన్నిబట్టి గత శనివారం మధ్యాహ్నం మందసలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు స్త్రీలు మరణించారని, ఐదు పశువులు మంటలకు ఆహుతి అయినాయని, వెయ్యి ఇండ్లు భస్మీభూతమయినాయని తెలుస్తున్నది.

నిప్పు చారలి బజారులో అంటుకున్నదట. వెంటనే మంటలు అంతటా వ్యాపించి ఐదు వేలమందిని నిరాశ్రయులుగా చేసివేశాయి. దాదాపు రు. 3 లక్షల నష్టం వాటిల్లినదని అంచనా.

ఈ సమాచారం అందగానే స్వతంత్ర పార్టీ నాయకుడు జి. లచ్చన్న మందసకు వెళ్ళా[illegible] వీరు దగ్ధమైన ఇండ్లు వ[illegible]ర్శికులు, సాలీలు, [illegible]వృద్ధులకు చెందిన[illegible]-హారం, [illegible]

జమ్మికుంట మున్సిపాలిటీ

హైదరాబాద్, ఫిబ్ర 29

కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలు మార్చి 15వ తేదీన జరుగుతవి.

నచ్చిన నమూనాలు మీరు మెచ్చే తయారీలు

